# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 5 | జూన్ | 2023 | పేజీలు : 5


**కుల వృత్తులకు జీవం పోసింది కెసిఆర్ సర్కార్**

మంత్రి గంగుల కమలాకర్

5 లో



## పోలీసుల సేవల వల్లనే

# సమాజం ప్రశాంతంగా వర్ధిల్లుతోంది

### మంత్రి గంగుల కమలాకర్




కరీంనగర్ బ్యూరో, జూన్ 4 (మనం న్యూస్): సమాజంలో శాంతిస్థాపన కోసం ఎన్నో సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ పోలీసులు అందిస్తున్న సేవల వల్లనే నేడు సమాజం ప్రశాంతంగా వర్ధిల్లుతోందని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కల్లోల జిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ నేడు శాంతియుతంగా వర్ధిల్లేందుకు పోలీసులు అందించిన సేవలు నిలువెత్తు సాక్ష్యాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు ఆదివారం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన సురక్ష దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటూ రేయింబవళ్ళు అలుపెరుగకుండా నిర్వహిస్తున్న సేవల ఫలితంగా లక్షల కుటుంబాల్లో వెలుగులు నిండుకుంటున్నాయన్నారు. కరుడుగట్టిన నేరస్థులు, అసాంఘిక శక్తులపై పిడియాక్ట్ లను అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలోకి వస్తున్నాయని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ ల నిర్వహణతో ప్రమాదాలు తగ్గుముఖం పట్టడమే కాకుండా, ఎంతోమంది ప్రాణాలు రక్షించబడుతున్నాయని చెప్పారు. లేక్ పోలీస్ ఏర్పాటుతో మానేరు డ్యాం పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు తగ్గాయని మంత్రి పేర్కొన్నారు. డ్యాంలో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన వందలాది మందిని రక్షించి, వారికి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ లు నిర్వహిస్తూ అందిస్తున్న సేవలను అభినందించారు. కరోనా విజృంభన సమయంలో పోలీసులు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించారని కొనియాడారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం. వినియోగంతో ఎలాంటి నేరాలైన త్వరితగతిన ఛేదించబడుతున్నాయని చెప్పారు. ఆసుపత్రిలో బాలిక అపహరణ, పలు రోడ్డు ప్రమాదాలు, పలు సంచలనాత్మకమైన సంఘటనలు చేధించడిన విషయాన్ని ఉదహరించారు. కల్లోల జిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ పోలీసులు అహర్నిషలు శ్రమించి ఎంతోమంది అజ్ఞాత తీవ్రవాదులను జనజీవన స్రవంతిలోకి తీసుకవచ్చారని, నేడు వారందరూ సమాజంలో గౌరవప్రదంగా కొనసాగుతున్నారని, ఈ కీర్తి పోలీసులకు మాత్రమే దక్కుతుందని చెప్పారు. నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాలాలు, యువతకు కెరీర్ గైడెన్స్ అందించడంకోసం ప్రేరణ లాంటి కార్యక్రమాల నిర్వాహణ పోలీసులకు ప్రత్యేక గుర్తింపును తీసుకరావడంతోపాటు యువతను సన్మార్గంలో పయనింపజేయడం, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దడం సమాజాభివృద్ధిపట్ల పోలీసులకు ఉన్న భాద్యతను తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పోలీస్ శాఖ సాంకేతికంగా ఊహించని రీతిలో అభివృద్ధి చెందిందని, ఫలితంగా పలు నేరాలు త్వరితగతిన ఛేదించబడటమే కాకుండా, నేరాల నియంత్రణకు పగడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ పరిష్కరిస్తూ ముందుకుసాగుతున్నామని మిగతా 2లో..

## శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ భేష్

**మహిళల రక్షణ కోసం షీ టీంల ఏర్పాటు**

**అత్యాధునిక వాహనాలు, మౌళిక సదుపాయాలు**

**సాంకేతికతతో పోలీస్ వ్యవస్థ బలోపేతం**

**జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



పెద్దపల్లి, జూన్ 04 (మనం ప్రతినిధి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో అనుమాలను పటా పంచలు చేస్తూ అధ్భుత ఫలితాలను తెలంగాణ పోలీసులు సాధించారని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం నిర్వహించి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభించిన పోలీసు ర్యాలీని జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ పరిధిలో గతంలోఉన్న పరిస్థితులకి, నేడు ఉన్న పరిస్థితులకి పొంతన లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అద్భుత విజయం సాధించారని ప్రశంసించారు. గతంలో మిగతా 2లో..

## ఓదెలలో పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం

- నేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

- పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

5 లో



## బైరాన్‌పల్లి చిత్ర గీతాన్ని విడుదల చేసిన మంత్రి గంగుల



కరీంనగర్, జూన్ 4 (మనం న్యూస్): శ్రీ నారసింహ చిత్రాలయ బ్యానర్‌పై వెంకట్ కాచర్ల దర్శకత్వంలో నరేష్ వర్మ నిర్మించిన బైరాన్ పల్లి చిత్రంలోని గీతాన్ని మంత్రి గంగుల కమలాకర్ ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సినీ పరిశ్రమలో తెలంగాణ కళాకారులు సత్తా చాటుతున్నారన్నారు. తెలంగాణలో అద్భుతమైన ప్రతిభ గల కళాకారులున్నారని, వారందరినీ తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. తెలంగాణ కళాకారులతో తెలంగాణ ప్రాంతంలో నిర్మించిన బైరాన్ పల్లి చిత్రాన్ని సూపర్ హిట్ చేయాలని కమలాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మాత నరేష్ వర్మ, సీనియర్ జర్నలిస్టు, దర్శకులు అయిలు రమేష్, సంగీత దర్శకులు, గాయకులు పూర్ణచంద్ర బైరి, సీనియర్ నటి ప్రభావతి, సింగర్ సాయి కీర్తన, నటులు ఆసంపల్లి శ్రీనివాస్, రాజేష్ దామెర, అశోక వెలిచాల, రమేష్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి మహోత్సవం



శంకరపట్నం, జూన్ 4 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో ఆదివారం భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి సంవత్సర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు బోనమెత్తుకొని ఊరేగింపుగా వెళ్లి, భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపనా స్థలానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీసుల సేవల వల్లనే

# సమాజం ప్రశాంతంగా వర్థిల్లుతోంది

మొదటి పేజీ తరువాయి..

తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తమవంతు సహకారం అందిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### సమర్థవంతమైన సేవలకు ప్రశంసాపత్రాలు :

కమిషనరేట్ పరిధిలో సమర్ధవంతమైన సేవలందించిన వివిధ విభాగాలకు చెందిన 250 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్, కరీంనగర్ మేయర్ వై సునీల్ రావు, సుడా ఛైర్మెన్ జీవి రామకృష్ణారావు, కొత్తపల్లి మున్సిపల్ ఛైర్మెన్ రాజు, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణణ్, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పొ, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి వెంకన్న, అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్, యం భీంరావ్, ట్రైనీ ఐపిఎస్ అధికారి మహేష్ బాబాసాహెబ్, ఏసిపిలు తుల శ్రీనివాసరావు, టి.కరుణాకర్ రావు, వెంకటరెడ్డి, విజయసారధి, సత్యనారాయణ, విజయ్ కుమార్, కాశయ్య, గంగాధర్, ప్రతాప్, ఎస్బిఐ వెంకటేశ్వర్లు, కరీంనగర్ డెయిరీ ఛైర్మన్ చల్మెడ రాజేశ్వరరావులతోపాటు పోలీసు, వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన అధికారులు, మినిస్టీరియల్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సురక్ష దినోత్సవ ప్రదర్శనకు విశేష స్పందన:

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన పోలీసులు, ఆ విభాగాల పనితీరును తెలియజేస్తూ కరీంనగర్లో నిర్వహించిన భారీ వాహనాల ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఈ ర్యాలీని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్, చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ కర్ణణ్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడుతో కలిసి ప్రారంభించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన వన్ టౌన్ పోలీస్ స్టేషన్, కమాన్ చౌరస్తా, ఇందిరాచౌక్, ఐబి చౌరస్తా కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీరోడ్, రాజీవ్ చౌక్, తెలంగాణ అమరవీరుల స్థూపం మీదుగా తిరిగి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంది. 70కి పైగా వాహనాల శ్రేణితో ఈ భారీ ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో భాగంగా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలు, అధికారులకు చెందిన వాహనాలు ఉన్నాయి. సౌండ్ సిస్టం తో కూడిన వాహనం, వజ్ర, ట్రాఫిక్ బుల్లెట్ మోటార్ సైకిళ్ళు, కమెండోలు, టాస్క్ ఫోర్స్, రోబో విభాగం, డాగ్ స్క్వాడ్ లేక్ పోలీస్, సివిల్, సిటి ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాలు, షీటీం, బ్లూకోల్ట్స్, పెట్రోకార్, కళాబృందం, పాస్ పోర్ట్ వెరిఫికేషన్,



సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, క్లూస్ టీం, పోలీస్ బ్యాండ్, అగ్నిమాపకశాఖ విభాగంతోపాటు కమీషనరేట్ లోని పోలీసు అధికారుల వాహనాలతో ఈ ప్రదర్శన కొనసాగింది.

### స్కేటింగ్ తో చిన్నారుల స్వాగతం:

ఈ ర్యాలీలో పాల్గొన్న వివిధ వాహనాల్లో ఉన్న వివిధ విభాగాలకు చెందిన పోలీసులకు జాతీయజెండా చేతబూని స్కేటింగ్ చేస్తూ చిన్నారులు ఇందిరాచౌక్ వద్ద స్వాగతం పలికారు. ఈ స్వాగతం ప్రక్రియ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పోలీసులకు స్వాగతం పలికిన చిన్నారులను మంత్రి గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణణ్, పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడులు అభినందించారు.

### బాంబులు నిర్వీర్యం, అగ్నిప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో సేవలపై ప్రదర్శన :

ఈ ప్రదర్శనలో భాగంగా ఇందిరాచౌక్ వద్ద అమర్చబడిన బాంబులను గుర్తించడం, ఎక్కువ ప్రాణనష్టం, ఆస్థినష్టం జరుగకుండా వాటిని నిర్వీర్యం చేసే విధానాన్ని బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లు ప్రదర్శించాయి. అగ్నిప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో మంటలను ఆర్పేందుకు తీసుకునే చర్యలపై అగ్నిమాపకశాఖ అధికారులు సిబ్బంది ప్రదర్శన ఆకట్టుకుంది. బాంబులను గుర్తించడం, నిర్వీర్యం చేయడం, అగ్నిప్రమాదాలు సంభవించిన సందర్భంలో చేసే సహాయక చర్యలపై ప్రదర్శనలిచ్చిన పోలీస్ శాఖలోని డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్, అగ్నిమాపక సిబ్బందిని మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ ఆర్వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడులు అభినందించారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ భేష్

మొదటి పేజీ తరువాయి..

నక్సలైట్ల సమస్య అధికంగా ఉండేదని, 10మంది సామాన్యులను రక్షించడం కోసం 100మంది నక్సలైట్లను వదిలి పెట్టాల్సిన పరిస్థితులు, దుబ్బలపాటు ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్లినపోలీసులు సైతం మరణించారని గుర్తు చేశారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసు వ్యవస్థకు గత ప్రభుత్వాల నుంచి సహకారం అందలేని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిత అనంతరం శాంతి భద్రతల పరిరక్షణ మొదటి ప్రాధాన్యతగా గుర్తించిన ప్రభుత్వం పోలీసులకు వాహనాలు, మౌళిక సదుపాయాలు, వాహనాలు, ఆదునిక సాంకేతికతను అందిస్తూ బలోపేతం చేసిందని జెడ్పి ఛైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీసుశాఖ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ సురక్షా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ప్రజలను రక్షించే పోలీసు శాఖ, ట్రాఫిక్ పోలీస్, అగ్నిమాపక సిబ్బంది సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ అభివర్ణించారు. ఎమ్మెల్యేదాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో శాంతి





భద్రతలు బీభత్సంగా ఉండేవని, అటవీ ప్రాంతాలలో ప్రయాణించడం అత్యంత ప్రమాదకరంగా ఉండేదని తెలిపారు. ప్రపంచంలో అభివృద్ధి జరగాలంటే శాంతి భద్రతలు చాలా కీలకమని, మంచి శాంతి భద్రతలు ఉంటే పెట్టుబడులు వస్తాయని, వాణిజ్య వ్యాపారాలు విస్తరించి ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. డిసిపి వైభవ్ గౌక్వాడ్ మాట్లాడుతూ సురక్షా దినోత్సవం సందర్భంగా ఉదయం ర్యాలీ నిర్వహించామని, జిల్లాలోని మూడు నియోజకవర్గాల కేంద్రాలలో పోలీస్‌స్టేషన్‌లలో ఓపెన్ హౌజ్ నిర్వహించడం జరుగుతున్నదని, సాయంత్రం ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులతో గెట్‌టు గేదర్‌ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, ప్రజలకు అందించిన వివిధ సేవలను వివరిస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్, ఏసిపి ఎడ్ల మహేష్, సిఐ ప్రదీప్,ఎస్ఐ మహేందర్ యాదవ్, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



వీణవంక-జూన్ 04(మనం న్యూస్): మండలకేంద్రంలో దాదాపు 30 కోట్ల రూపాయల నిధులతో ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీణవంక గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, త్వరలో నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా వెంట ఉండి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. కెసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ప్రతిగ్రామంలో సీసీ రోడ్లను నిర్మించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, సర్పంచులు నీలకుమారస్వామి, గంగాడి సౌజన్య తిరుపతిరెడ్డి, బండారి ముత్తయ్య, నర్సయ్య, ఉపసర్పంచ్ భానుచందర్, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి



వీణవంక-జూన్ 04(మనం న్యూస్): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించి వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, సర్పంచులు అనూష సతీష్, పోతుల నర్సయ్య ,ఆయా గ్రామాల ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



వీణవంక-జూన్ 04 (మనం న్యూస్) : మండలంలోని హిమ్మత్‌నగర్, రెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి,కోర్కల్,కనపర్తి, గంగారం గ్రామాలలోని కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆదివారం ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి ఆయా లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి 6 కళ్యాణ లక్ష్మి చెక్కులను 4 ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి,ఎంపీటీసీ నల్ల మమత తిరుపతిరెడ్డి, సర్పంచ్ లు నర్సయ్య, అనూష సతీష్, రాధ, వరలక్ష్మి స్వామి, కోమల్‌రెడ్డి, రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల రవీందర్‌రెడ్డి, మారం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో మోసం చేస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర

తిమ్మాపూర్, జూన్ 4 (మనం న్యూస్)ః ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయకుండా అబద్ధాలతో మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని కరీంనగర్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర పిలుపు నిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గొల్లపల్లి గ్రామంలో మహాసంపర్క్ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో తొమ్మిదేళ్లుగా పటిష్టమైన పాలన అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ విజయాలను గడప గడపకు వివరించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండలంలోని మేధావులు, జాతీయత విషయంలో పరిజ్ఞానం ఉన్నవారిని, హిందూ సమాజంపై జరుగుతున్న ఆకృత్యాలపై ఎత్తిచూపే వారందరితో సమ్మేళనం నిర్వహించాలని సూచించారు. మానకొండూర్ నియోజకవర్గంలో ఈసారి బిజెపి అభ్యర్థిని గెలిపించుకునేలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మానకొండూరు నియోజకవర్గంతో పాటు తిమ్మాపూర్ మండలంలో అమలుకానీ హామీలపై గ్రామాల వారీగా ఉద్య మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తిజగదీ శ్వరాచారి, జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు



బోనాల మోహన్, జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కాల్వ శ్రీనివాస్, జంగ సునీల్ రెడ్డి, వేల్పుల మల్లేశం, మొట్కూరి రమేష్ తో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



తిమ్మాపూర్, జూన్ 4 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాప్‌ను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఆయన లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసి, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సత్వరమే పరిష్కరించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ ఆరెల్లి వనజ వెంకటేష్ దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం తిమ్మాపూర్-పోరండ్ల గ్రామాల మధ్యలో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డి, తహసిల్దార్ కే. కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగల ఏకానందం, ఆశోద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పవర్‌లూమ్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ



సిరిసిల్ల టౌన్, జూన్ 4 (మనం న్యూస్)ః పవర్ లూమ్ కార్మికులకు పదిశాతం యారన్ సబ్సిడీ అందించడంతో పాటు వర్క్ టు ఓనర్ పథకాన్ని తక్షణమే అందించాలనే డిమాండ్లతో చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్ద ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న 24గంటల పవర్లూమ్ బంద్, 24 గంటల దీక్షా కార్యక్రమ పోస్టర్‌ను సిఐటియు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్ మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులకు రావలసిన 2020 బతుకమ్మ చీరల పదిశాతం యారన్ సబ్సిడీ అందించడంలో ప్రభుత్వ అధికారులు దాటవేసే ధోరణి కొనసాగిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పవర్లూమ్ కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా 24 గంటలు పవర్లూమ్ బంద్, 24 గంటల నిరసన దీక్ష కార్యక్రమాల్లో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, నక్క దేవదాస్, గుండు రమేష్, బెజగం సురేష్, కనుకుంట్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## చెట్టు పై నుంచి జారిపడి వ్యక్తి మృతి



ముత్తారం,జూన్ 04 మనం న్యూస్ ః చెట్టుపై నుంచి జారిపడి ఒకరు మృతి చెందిన సంఘటన ముత్తారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ముత్తారంకు చెందిన పెయ్యాల చంద్రయ్య (65) తన ఇంటి వద్ద ఉన్నచెట్టు నరకడానికి చెట్టుపైకి ఎక్కాడు ఈ క్రమంలోని అతను కాలు జారి చెట్టుపై నుంచి కింద పడిపోయాడు.ఈ ప్రమాదంలో చంద్రయ్యకు తీవ్ర గాయాలు కాగా గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకుపోగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై భేతి రాములు తెలిపారు.

## సుల్తానాబాద్ చెరువులో మహిళ మృతదేహం లభ్యం



సుల్తానాబాద్,జూన్ 04 మనం న్యూస్ ః చెరువులో మహిళా మృతదేహం బయటపడిన సంఘటన సుల్తానాబాద్‌లో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బంధువుల కథనం ప్రకారం మృతురాలు రేణుక 40 సంవత్సరాలు వయస్సు ఉంటుందని,రజక కులానికి చెందినదిగా గుర్తించారు. రెండు నెలల క్రితం ఆమె భర్త చనిపోవడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో మనస్థాపానికి గురై చెరువులో పడిచనిపోయినట్లు ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయేందర్ తెలిపారు.

మహాజన్ సంపర్క్ అభియాన్‌ను

# విజయవంతం చేయాలి

## బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్



కరీంనగర్, జూన్ 4 (మనం న్యూస్)ః బిజెపి ఆధ్వర్యంలో గత నెల 30 నుంచి ఈ నెల 30వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహిస్తోన్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక 18వ డివిజన్ లో బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ వివిధ మోర్చాల సంయుక్త కో-ఆర్డినేటర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతే కార్యకర్తలతో సమ్మేళనం, మోర్చా సంయుక్త సమ్మేళనం అసెంబ్లీ బహిరంగ సభ, 21వ తేదీన యోగా దినోత్సవం, 23వ తేదీ బలిదాన్ దివాస్ కార్యక్రమాలతో పాటు 23 నుండి 30వ తేదీ వరకు ఇంటింటికి మోడీ అభివృద్ధి విజయాల గురించి ప్రతి ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ విజయాలు, సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మీరాజం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, పశ్చిమ జోన్‌ఎస్టి మోర్చా అధ్యక్షులు రవి నాయక్, ఓబిసి కార్యదర్శి చంద్రగిరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆస్పత్రి, శాంతి నివాసంకు ఐఎస్ఓ సర్టిఫికెట్



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 4 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ భాస్కర్ మాడేకర్ కంటి దవాఖానాతో పాటు హిందూ దహన సంస్కార వాటిక అయిన శాంతి నివాసానికి ఐఎస్ఓ ధృవీకరణ పత్రం అం దించారు. ఆదివారం కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజలకు అత్యున్నత వైద్య సేవలందిస్తోన్న డాక్టర్ భాస్కర్ మాడేకర్ కంటి ఆస్పత్రితో పాటు హిందూ దహన సం స్కారాల సందర్భంగా వైకుంఠ రథం, దహనం కోసం ఏర్పాటు చేసిన ప్లాట్ ఫామ్‌లు, స్త్రీలకు, పురుషులకు స్నానగదులు ఇతర సౌకర్యాలు కల్పిస్తోన్న శాంతి నివాసానికి ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కంటి ఆస్పత్రి చైర్మన్ కొండా వేణుమూర్తి, శాంతి నివాసం చైర్మన్ బొడ్ల కృష్ణకు ధృవీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, సింగంరాజు, కోల అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రత్యేక చొరవతో దేశానికి దిక్సూచిగా

# తెలంగాణ పోలీసు సేవలు

## జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్, జూన్ 4 (మనం న్యూస్)ః రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవతో దేశానికి దిక్సూచిగా తెలంగాణ పోలీసు సేవలందిస్తున్నారని రాజన్న సిరిసిల్ల జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మ నాయక ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సురక్ష దినోత్సవాన్ని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్స్ జిందం కళ చక్రపాణి, రామతీర్థపు మాధవి రాజులతో కలిసి ఆమె





పాల్గొన్నారు. సమావేశానుద్దేశించి అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సిఎం కెసిఆర్ పోలీసు వ్యవస్తకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. సమైఖ్య రాష్ట్రంలో పాస్ పోర్ట్ వెరిఫికేషన్ కావాలంటే నెలల తరబడి వే చి చూడాల్సి వచ్చేదని, స్వరాష్ట్రంలో దేశ విదేశాలకు ఉపాధి, చదువు కోసం వెళ్ళే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పాస్ పోర్ట్ వెరిఫికేషన్ ను సత్వరంగా పూర్తి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్ర చారి, ఎస్‌బి డిఎస్పీ రవి, సిడిపిఓలు ఎల్లయ్య, అలేఖ్య, పోలీసులు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఎల్ఎండి ఎస్సై, సిబ్బందికి ప్రశంసాపత్రాలు

తిమ్మాపూర్, జూన్ 4 (మనం న్యూస్)ః సమర్థవంతమైన సేవలందించిన ఎల్ఎండి ఎస్సై ఎస్.ప్రమోద్ రెడ్డితో పాటు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసాపత్రాలను అందించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల





సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై ప్రమోద్ రెడ్డితో పాటు ఏఎస్ఐ నజీముద్దీన్, హెడ్ కానిస్టేబుళ్లు లింగారెడ్డి, శంకర్, ఆంజనేయు లు, లక్ష్మీనారాయణ, కానిస్టేబుళ్లు రాజ్ కుమార్, శ్రీనివాస్‌లు మంత్రి గంగుల కమలాకర్, సిపి సుబ్బారాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

# సమర్థపాలన, మోదీ నాయకత్వంతో భారతదేశాభివృద్ధి

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే సత్తా మోదీకే ఉంది

సమర్థపాలనతోనే ప్రపంచ దృష్టిని ఆకర్శించిన ప్రధాని

మహాజన్ సంపర్క్ అభియాన్‌తో ప్రజలకు చేరువ

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భంగపాటు తప్పదు

బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్

పెద్దపల్లి, జూన్ 04 (మనం ప్రతినిధి): సమర్థపాలన, పటిష్ట నాయకత్వం వల్లనే భారతదేశం అభివృద్ధిలో పురోగతి చెందుతుందని సబ్ కాసాత్ సబ్‌కా వికాస్ స్ఫూర్తిగా ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన సంస్కరణలు అద్భుత ఫలితాలను ఇస్తుందని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర సహ ప్రభారి అరవింద్ మీనన్ పేర్కొన్నారు. భారత ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లాకేంద్రంలోని అకేషన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014కు ముందు దేశంలో ప్రభుత్వం ఎన్నో అవినీతి పాలన చేసిందని, దీని వలన దేశం అన్ని రంగాలలో వెనుక పడిందని ఆరోపించారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయని అనందం వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే సత్తా కేవలం నరేంద్ర మోదీకే ఉందని ఈవిషయాన్ని వివిధ దేశాలకు చెందిన ప్రధానులు పేర్కోనడం మోదీ ఘనతేనని అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేస్తామని ఆయన అన్నారు. అవినీతిలో కూరుకు పోయిన బీఆర్ఎస్.. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతోందని సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెపుతామని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు చాలా వేగంగా బీఆర్ఎస్ దూరం అవుతోందన్నారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమయ్యిందని, డ్రగ్స్ మాఫియా రాష్ట్రాన్ని ఏలుతోందని, యువత చెడుమార్గంలో పయనిస్తున్నారని, పరీక్షా పేపర్ల లీకేజీ, పోలీసు పోస్టుల భర్తి చేయడంలో ఆలస్యం, సైబర్ క్రైంలో దేశంలోనే ఆగ్రస్థానంలో కొనసాగుతోందని దుయ్యబట్టారు. పంట నష్టపోయిన రైతులకు రూ.10వేలు ఇస్తానని మోసం చేసిన కేసీఆర్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి అమలు పర్చడం తప్పా ప్రజలకు చేసిందేమిలేదని విమర్శించారు. అవినీతిని ప్రశ్నిస్తే బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, భౌతిక దాడులకు పాల్పడడం బీఆర్ఎస్ పార్టీ ధౌర్జన్యాలకు పరాకాష్టన్నారు. అంతకుముందు ఒరిస్సాలో రైలు ప్రమాదంలో మరణించిన మృతులకు ఆత్మశాంతి కలుగాలని రెండు




నిమిశాలు మౌనం పాటించారు. ప్రమాదంపై ధర్యాప్తు కొనసాగుతోందని, ప్రమాదానికి అసలు కారణాలు తెలియనున్నాయని పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, మల్లికార్జున్, రావుల రాంనాథ్, పార్లమెంట్ ప్రభారి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, బెజ్జంకి దిలీఫ్, తంగెడ రాజేశ్వర్‌రావు, దాడి సంతోష్, రాజం మహంత కృష్ణ, భీమారపు సంపత్, ఎర్రోళ్ల శ్రీకాంత్, పోల్సాని సంపత్‌రావు,సిలివేరు మధు, ముంజ రాజేందర్, వేణుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తులకు జీవం పోసింది కెసిఆర్ సర్కార్

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, జూన్ 4 (మనం న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలప్రజలు సంతోషంగా ఉండాలని, కుల వృత్తులకు జీవం పోసింది కేసీఆర్ సర్కారే అని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం రాంనగర్‌లోని పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన ముదిరాజ్ కులస్తుల విజ్ఞప్తి మేరకు 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తమ విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేసిన మంత్రిని ముదిరాజ్ కులస్తులు శాలువా కప్పి భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని అన్ని కులాల ఆత్మగౌరవ భవనాలకు ప్రభుత్వ నిధులతో పాటు హైదరాబాద్ నడి బొడ్డున ఖరీదైన స్థలాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. కరీంనగర్ రామ్‌నగర్‌లోని ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవ భవనానికి 30 లక్షల నిధులు మంజూరు చేసినట్టు వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కరీంనగర్ అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. 9 ఏండ్ల తెలంగాణ పాలనలో కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు పెంట సత్యం, వరాల నారాయణ, నాయకులు కొట్టే మల్లేశం, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## ఓదెలలో పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం

ఓదెల,జూన్ 04 మనం న్యూస్ : ఓదెల మండల కేంద్రంలో మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం మరియు నూతనంగా ఏర్పడిన ఓదెల పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్,చేనేత జౌళి శాఖ మంత్రి కేటీఆర్ నేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని అందులో ముఖ్యంగా నేతన్న బీమా పథకం నూలు,రంగుల పై సబ్సిడీ త్రిఫ్ట్ పథకం వర్కర్‌లు ఓనర్ పథక మరమగ్గాల ఆధునికరణ ప్రతి ఏటా కోటి 20 లక్షల బతుకమ్మ చీరలు నేత కార్మికుల చేత తయారు చేయించి వారికి ఉపాధి కల్పించడం నేత కార్మికులకు ఆసరా పెన్షన్లు ఇవ్వడం లాంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో పద్మశాలీలు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఉండి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ క్యాడర్‌కుచెందిన ఐఏఎస్ పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా వెనుకబడ్డారని రానున్న అసెంబ్లీ





ఎన్నికలలో పలు పార్టీలు పద్మశాలిలకు పదివరకు టికెట్లు కేటాయించాలని అన్నారు. పద్మశాలీలు విద్యారంగంలో ముందున్నారని అలాగే పద్మశాలి,బిసి యువతకు బిఐసిసిఐ ద్వారా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడానికి సరైన సలహాలు సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పద్మశాలిలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం ఉండాలని తాను కోరుకుంటున్నాను అని అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో పద్మశాలీల భాగస్వామ్యం అసెంబ్లీలో కచ్చితంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల మరియు గ్రామపద్మశాలి కమిటీ సభ్యులను బొద్దుల లక్ష్మణ్ చేనేత శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్,వలస నీలయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొలిపాక సుజాత,యువజన సంఘం అధ్యక్షులు మెరుగు యాదగిరి ,చీకట్ల మొండయ్య, ఓదెల పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు పర్శ రమేష్,గ్రామశాఖ అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,మండల నూతన కమిటీ వారు,మండలంలోని గ్రామాల నూతన కమిటీ వారు పెద్ద ఎత్తున పద్మశాలీలు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076